తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి
మంగళవారం
19 మే 2026
పేజీలు : 8






# కల్తీ ఆహారమే ఆరోగ్యానికి హానికరం

- ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు శూన్యం...
- తోపుడు బండ్ల నుంచి రెస్టారెంట్ల వరకు కల్తీ ఆహారమే..
- ఆహార కల్తీలకు పాల్ప డే వారిపై ఉక్కుపాదం మోపాలి..

**మణుగూరు, మే 18 (జనంసాక్షి):** ఒకప్పుడు కుటుంబంతో బయట ఆహార పదార్థాలు తినటానికి సరదాగా వెళ్ళేవారు. తాజాగా రుచిగా శుచిగా తక్కువ ధరకే దొరికేవి కానీ ఇప్పుడు రుచి లేదు శుచి లేదు గ్యాస్ కొరతతో ధర ఎక్కువే ఉడికి ఉడకని పదార్థాలు జంకు మసాలా కెమికల్ కలిపి వాసన అదిరిపోయేలా అనారోగ్యకం మైన కల్తీ ఆహారం మార్కెట్లో దర్శన మిస్తుంది. ఇది తిని ఎంతో మంది అనారోగ్యానికి గురవుతున్నారు.

**కలుషితాహారంతో అనారోగ్యం:**
కలుషితాహారం, పురుగుల మందుల వాడకం వల్ల పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా.. గ్రామీణ ప్రాంతాల్లో సైతం క్యాన్సర్ కేసులు పెరుగుతుండటం మరింత ఆందోళనకరం. ఈ మహమ్మారి విజృంభణ కు మన ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పులే ప్రధాన కారణం ఆధునిక జీవన విధానంలో మనం తినే ప్రతి ఆహార పదార్థంలోనూ రసాయనాలు చాపకింద నీరులా వచ్చి చేరుతున్నాయి. మనిషి తన నిత్య జీవితంలో తనకు తెలియకుండానే క్యాన్సర్ కారక రసాయనాలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటున్నాడు. కూరగాయల సాగులో మితిమీరి వాడుతున్న క్రిమి సంహారక మందులు, పండ్లను కృత్రిమంగా పండించడానికి ఉపయోగించే కార్బైడ్ వంటి కెమికల్స్ మన భోజనాన్ని మిగతా 2లో

## ఈ నెల 20న మెడికల్ షాపుల బంద్

**సూర్యాపేట(జనంసాక్షి):** ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 20న దేశవ్యాప్త మెడికల్ షాప్ లు బంద్ కు పిలుపునివ్వగా దానిలో భాగంగా ఈ నెల 20న సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఒక రోజు మెడికల్ షాపులను బంద్ చేయడం జరుగుతుందని సూర్యాపేట జిల్లా, పట్టణ, ఫార్మసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ నెల 20న బంద్ కు సంబంధించి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, జిల్లా ఎస్పీ కె. నరసింహ, జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ తో పాటు జిల్లా అధికారులకు ముందస్తుగా సమాచారం అందించారు. అనంతరం అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఈ ఫార్మసీలు వల్ల ప్రజా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ జిఎస్ఆర్ 220ఈ ను వెంటనే ఉపసంహరణ చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫార్మసీలకు సంబంధించిన జిఎస్ఆర్ 817ఈ నోటిఫికేషన్ ను రద్దు చేయాలని కోరారు. అలాగే కార్పొరేట్ సంస్థల డిస్కౌంట్లను అరికట్టేందుకు లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెద్ద కార్పొరేట్ సంస్థల వల్ల చిన్న కెమిస్ట్ లకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఇది ఒక వ్యాపార సమస్యగా చూడవద్దని ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించినదని ప్రభుత్వాలు గుర్తించాలని కోరారు. కార్పొరేట్ సంస్థల వల్ల చిన్న ,మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉంటూ కొన్ని సంవత్సరాలుగా వ్యాపారాల మీద ఆధారపడి జీవిస్తున్న లక్షల కుటుంబాలు జీవన ఉపాధి కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బంద్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సూర్యాపేటలో బొడ్రాయి బజార్ లో శ్రీ వినాయక మెడికల్ షాపు , పీఎస్ఆర్ సెంటర్ లో వేదశ్రీ మెడికల్ షాపు, ఎంజి రోడ్ లో కార్తికేయ మెడికల్ షాపు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ ఒక్కరోజు బంద్ కు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు యామా ప్రభాకర్, ఫార్మసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముశం హరిప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపగాని గిరి గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా శ్రీనివాస్, కోశాధికారి చందన లింగయ్య, ఫార్మాసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ కోశాధికారి కర్నాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## పర్యాటక వారోత్సవాలను విజయవంతం చేయాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి, కరస్పాండెంట్ మే 18 (జనంసాక్షి)**
పర్యాటక వారోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో 99 రోజుల కార్యచరణ ప్రణాళికను, యువ టూరిజం క్లబ్స్ కార్యచరణ పైన రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్జయంతి మాట్లాడుతూ పాలన ? ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 18 నుండి 23 వరకు పర్యాటక వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో జెడ్పి సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ధనంజనేయులు , డిపిఆర్ఓ అరుంధతి, హోసింగ్ పీడీ అలివేలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల ఆస్తికోసం మానవత్వం మరిచిన కుమారుడు

**కొండమల్లేపల్లి, మే 18 (జనంసాక్షి):** ఏ తల్లిదండ్రులు అయినా కుమారుల భవిష్యత్తు కోసం తమ జీవితాలను సర్వం ధారపోస్తారు. పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు చేసి కుమారును ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని ఆశపడతారు. కుమారులు కూడా తల్లిదండ్రుల ఆలోచనలకు తల్లి దండ్రుల గౌరవ మర్యాదల కోసం విశేషంగా కృషి చేస్తారు. తల్లిదండ్రులు సకల సౌకర్యాలు ఇచ్చినప్పటికీ అత్యాశతో సుమారు కోటి పైగా విలువ చేసే ఆస్తులను తన పెద్ద కుమారుడు గుంటోజు వెంకటేశ్వర్లు తప్పుడు ప్రవర్తనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన వృద్ధ దంపతులు గుంటోజు దక్షిణమూర్తి, గుంటోజు కమలమ్మ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంటోజు దక్షిణమూర్తి కమలమ్మ దపంతులకు ఇద్దరు కుమారులు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ. దక్షిణమూర్తి విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తూ తన ఇద్దరు కుమారులను పెంచి పెద్దచేశారు. ఐతే 2001లో దక్షిణమూర్తి విధులు నిర్వహిస్తున్న క్రమంలో విద్యుత్ స్తంభంపై



నుంచి కింద పడటంతో వెన్నెముకకు తీవ్ర గాయాలైనవి. కొన్ని నెలలు చికిత్స అనంతరం కోలుకున్నప్పటికీ ఆరోగ్యం సహకరించకపోవడంతో స్వచ్ఛంద పదవీ విరమణ చేసి తన ఉద్యోగాన్ని పెద్ద కుమారుడైన గుంటోజు వెంకటేశ్వర్లకు వచ్చేలా చేశాడు. ప్రస్తుతం వయస్సు మీద పడటంతో దంపతులిద్దరూ తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతూ సుమారు నాలుగేళ్ల నుంచి చిన్న కుమారుడైన సత్యనారాయణ ప్రైవేట్ ఉద్యోగి వద్ద కాలం వెళ్లదీస్తున్నారు. తమ ఇద్దరి వైద్యం కోసం నెలకు సుమారు రూ. 57 వేలకు పైగా ఖర్చవుతుందని వచ్చే పెన్షన్ సరిపోక అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. తాము కష్టించి సంపాదించిన మూడు ఎకరాల వ్యవసాయ భూమి, 9 గుంటల ఇంటి జాగ తమ పెద్ద కుమారుడు దొంగ సంతకాలు చేసుకుని తమ నుండి అతను కొనుగోలు చేసినట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించాడు. దీంతో తాము ఆ ఆస్థులను అమ్ముకోలేక పోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా తన పెద్ద కుమారుడు గుంటోజు వెంకటేశ్వర్లు తమ ఆస్థులను తాము అమ్ముకునేందుకు అవకాశమివ్వాలని వారు కోరుతున్నారు. ఈ విషయం పలుసార్లు గ్రామ పెద్దలకు పోలీసులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేదని తన పెద్ద కుమారుడు వెంకటేశ్వర్లు ప్రవర్తనలో మార్పు రావడం లేదని వారు విలపించారు. ఇకనైనా తాము కష్టించి సంపాదించుకున్న ఆస్థులు తాము అమ్ముకునేందుకు వీలు కల్పించాలని, తాము బ్రతికున్నంత వరకు తమ ఆలన పాలన చూసుకున్న వారికే ఆ ఆస్థులపై హక్కు ఉండేలా చూడాలని వారు అధికారులను వేడుకుంటున్నారు. వృద్ధ దంపతులైన తమకు న్యాయం చేయాలని లేనిపక్షంలో ఆత్మహత్యలే మాకు శరణ్యం అని విలపించారు.

# కల్తీ ఆహారమే ఆరోగ్యానికి హానికరం






విషమయం చేస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల తనిఖీలు లేకపోవడంతో తోపుడు బండ్ల నుంచి రెస్టారెంట్ల వరకు కల్తీ ఆహారం మార్కెట్లో విచ్చల విడిగా అమ్మకాలు జరుగుతున్నాయి.

**పెరుగుతున్న క్యాన్సర్ కేసులు:**

కల్తీ ఆహారం వల్ల మనుషులు ప్రాణాంతక క్యాన్సర్ బారినపడు తున్నారు.లాభాపేక్షతో కొందరు చేస్తున్న కల్తీ వ్యాపారం ఎంతో మంది అనారోగ్యానికి కారణమవుతున్నాయి. ఒకప్పుడు అరుదుగా కనిపించే క్యాన్సర్ మహమ్మారి, నేడు వయసుతో నిమిత్తం లేకుండా అందరినీ కబళిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఏటా లక్షలాది మంది దీనివల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన 'ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్' ప్రకారం 2022లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 2 కోట్ల కొత్త క్యాన్సర్ కేసులు నమోదు కాగా, 97 లక్షల మంది మరణించారు.2050 నాటికి 3.5 కోట్లకు పైగా దీని బారిన పడే అవకాశం ఉందని చెప్పడం ఆందోళనకరం. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నివేదికల ప్రకారం మన దేశంలో ఏటా క్యాన్సర్ కేసుల సంఖ్య శరవేగంగా పెరుగుతోంది. భారత్‌లో 2024 నాటికి కొత్త క్యాన్సర్ కేసుల సంఖ్య సుమారు 15.6 లక్షలకు చేరిందని అంచనా. మన దేశంలో ప్రతి పది మందిలో ఒకరు తమ జీవితకాలంలో క్యాన్సర్ బారినపడే ప్రమా దం పొంచి ఉందని గణాంకాలు చెప్తున్నాయి.

**క్యాన్సర్ కు కారణాలు:**

బిజి లైఫ్ లో వంట చేసే తీరిక లేక బయట ఫుడ్ ఆధారపడుతున్నారు. ఇదే అదునుగా హోటల్ నిర్వాహకులు

జంక్ ఫు డ్, ప్యాకేజ్డ్ ఫుడ్స్, అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహారపదార్థాల్లో రుచి కోసం రకరకాల రసాయనాలు వాడుతున్నారు. మైక్రో ఓవెన్లలో మితిమీరి వేడి చేయడం, మాంసాన్ని అధిక ఉష్ణోగ్రత వద్ద కాల్చడం వల్ల క్యాన్సర్ కారక శక్తులు పుట్టుకొస్తున్నాయి. అలాగే వేడి పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో లేదా ప్రింటింగ్ సిరా ఉన్న పత్రికల్లో ప్యాక్ చేయ డం, ప్లాస్టిక్ కప్పుల్లో చాయ్ తాగడం వల్ల ఆ కెమికల్స్ ఆహార పదార్థాల్లో కలిసి శరీరంలోకి ప్రవేశిస్తున్నాయని 'ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా' హెచ్చరించింది. ఆహార కల్తీలతో పాటు శారీరక శ్రమ లేకపోవడం, బరువు పెరగడం, పొగాకు, ధూమపానం, మద్యపాన వ్యసనాలు క్యాన్సర్ ముప్పును రెట్టింపు చేస్తున్నాయి.ముఖ్యంగా పురుషుల్లో నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్లు పెరగడానికి పొగాకు ఉత్పత్తులే ప్రధాన కారణమని ఐసీఎంఆర్ స్పష్టం చేసింది. మహిళల్లో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లు విస్తరిస్తున్నాయి.

నివారణ మార్గాలు:

ఆధునిక జీవనశైలిలోని ఒత్తిడి, కలుషిత గాలి, రసాయనాల ప్రభావం మానవ శరీర నిరోధక శక్తిని దెబ్బతీసి, క్యాన్సర్ కణాల ఉత్పత్తికి కారణమవుతున్నాయి. ఆహార భద్రత విషయంలో ప్రభుత్వాల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది.ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించే వ్యవస్థ నామమాత్రంగా మారడం, ఫుడ్ సేఫ్టీ అధికారులు శాంపిల్స్ సేకరించడానికే పరిమితమవడం, చట్టాలు కఠినంగా లేకపోవడం శోచనీయం. ప్రజల ప్రాథమిక హక్కు అయిన 'సురక్షితమైన ఆహారం' అందించడంలో వ్యవస్థలు విఫలమవుతున్నాయని చెప్పక తప్పదు. క్యాన్సర్ ఒక సామాజిక సంక్షోభం. ప్రభుత్వం క్యాన్సర్ ఆసుపత్రుల సంఖ్యను పెంచడంపైనే కాకుండా, నివారణ చర్యలపైనా దృష్టిపెట్టాలి. ఆహార కల్తీలకు పాల్ప డే వారిపై ఉక్కుపాదం మోపాలి. ప్రజల్లోనూ క్యాన్సర్‌పై అవగాహన పెరగాల్సిన అవసరం ఉంది.ఈ మహమ్మారి బారినుంచి తప్పించుకోవాలంటే మనిషి తన జీవనశైలిలో తక్షణ మార్పులు చేసుకోవాలి. సాధ్యమైనంతవరకు సేంద్రీయ ఆహార పదార్థాలను తీసుకోవాలి.రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, తాజా పండ్లు, ఆకుకూరలు ఆహారంలో భాగం చేసుకోవడం అవసరం. ముఖ్యంగా క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తిస్తే నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి, ప్రతి ఒక్క రూ 40 ఏళ్లు దాటిన తర్వాత వార్షిక ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.



## దేవాలయాలను సందర్శించినప్పుడు

# మానసిక ప్రశాంతత

### నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

**హాలియా మే 18 (జనంసాక్షి):**

దేవాలయాలను సందర్శించినప్పుడే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం నాడు అనుముల మండల పరిధిలోని చలమారెడ్డి గూడెం గ్రామంలో సీతారామాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవ కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూరాకు ల.వెంకటేశ్వర్లసతీష్ రెడ్డి. సర్పంచ్ కూను రెడ్డి భాస్కర్ రెడ్డి ఓబులేని రాంబాబు. చేగుంట కృష్ణ. ఊరుకొండ వెంకటయ్య. సురభి రాంబాబు. రాయనబోయిన రామలింగయ్య. రావుల సెల్ బిక్షం రావుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జల శక్తి అభియాన్ పై కళా జాతర

**కనగల్లు మే 18 (జనంసాక్షి)**



జల శక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని చిన్న మాదారం, చెట్ల చెన్నారం, ఎస్ లింగోటం, తేల కంటి గూడెం, ఇస్లాం నగర్ గ్రామపంచాయతీలలో తెలంగాణ సాంస్కృతిక కళాజాతర బృందం చే ఆట పాటల ద్వారా కార్యక్రమాన్నినిర్వహించి నీటిని పొదుపుగా వాడుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ పీ ఓ భీమనపల్లి సుధాకర్, చిన్న మాదారం సర్పంచ్ మలికంటి సుజాత, చెట్ల చెన్నారం సర్పంచ్ రావుల మల్లేష్, ఇస్లాం నగర్ సర్పంచ్ బోయపల్లి అనుష, ఎస్ లింగోటం సర్పంచ్ పోషమల్ల సురేష్, తేల కంటి గూడెం సర్పంచ్ బైరు నాగమణి నాగయ్య పంచాయతీ కార్యదర్శి నరసింహ రెడ్డి,టి ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సీసీలు పాల్గొన్నారు.

## వరదల సమయంలో అధికారుల సూచనలు ప్రజలు తప్పనిసరిగా పాటించి సహకరించాలి

- అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యమైన పత్రాలను వాటర్ ప్రూఫ్ జిప్ బ్యాగ్‌లలో భద్రపరచుకోవాలి
- వర్షాకాలం సీజన్‌కు ముందస్తు సన్నద్ధతలో భాగంగా విజయవంతంగా ఫ్లడ్ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణ
- మున్నేరు వద్ద నిర్వహించిన మాక్ డ్రిల్, ఎవాక్యుయేషన్ ప్రక్రియను పరిశీలించిన దివాకర టిఎస్ జిల్లా కలెక్టర్



**ఖమ్మం రూరల్ మే 18 (జనంసాక్షి):**

వరదల సమయంలో అధికారుల సూచనలు ప్రజలు తప్పనిసరిగా పాటించి సహకరించాలని, విపత్తుల నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు జిల్లా యంత్రాంగాన్ని మాన్సూన్ సీజన్‌కు పూర్తి స్థాయిలో సిద్ధం చేసేందుకు చేపట్టిన ఫ్లడ్ మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.జిల్లాలోని మున్నేరు పరివాహక ప్రాంతంలో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్.డి.ఎం.ఏ) మార్గదర్శకాలు, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన వరద ప్రమాదాల మాక్ ఎక్సర్సైజ్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వరదల వంటి విపత్తుల సమయంలో అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే ప్రాణనష్టం నివారించవచ్చని అన్నారు. సాధారణంగా ప్రజలు నీరు కళ్లకు కనిపించే వరకు ఇళ్లను ఖాళీ చేయరని, ఈ ధోరణిలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు అధికారికంగా ఎవాక్యుయేషన్ సూచనలు ఇచ్చినప్పుడు ప్రజలు తప్పనిసరిగా సహకరించాలని సూచించారు.వర్షాకాలంలో సంభవించే అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి సమాచారం అందిన వెంటనే వివిధ శాఖలు ఏ విధంగా స్పందించాలి, ప్రజలను ఎలా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి, రెస్క్యూ బృందాలు ఎలా పనిచేయాలి, రిలీఫ్ క్యాంపులను ఎలా నిర్వహించాలి వంటి అంశాలపై స్టెప్ బై స్టెప్ విధానంలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, టిఎస్టిడి, అగ్నిమాపక, పశుసంవర్ధక శాఖ, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విపత్తు సమయంలో చేపట్టాల్సిన చర్యలపై సాధన నిర్వహించి నట్లు తెలిపారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి, భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవచ్చన్నారు.

అంతకుముందు మాక్ ఎక్సర్సైజ్ లో భాగంగ వరదల కారణంగా మున్నేరు పరివాహక ప్రాంతం ముంపుకు గురవుతుందని సమాచారం అందుకున్న జిల్లా కంట్రోల్ రూమ్ సంబంధిత అధికారులను, రెస్క్యూ బృందాలను అప్రమత్తం చేసింది. స్థానికంగా ఉన్న ఆపద మిత్ర వాలంటీర్ల సహకారంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, రామ్ లీలా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి చేర్చడం జరిగింది.రామ్ లీలా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రిలీఫ్ క్యాంప్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, అక్కడ బాధితులకు అందించాల్సిన ఆహారం, తాగునీరు, పారిశు ద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.వరదల సమయంలో ప్రజలు ముఖ్యమైన పత్రాలు, ఆభరణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్‌లు, భూ పత్రాలు వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లు, విలువైన వస్తువులను వాటర్ ప్రూఫ్ జిప్ బ్యాగ్‌లలో సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సమయంలో వెంట తీసుకుని వెళ్లేందుకు ప్రతి కుటుంబం ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అన్నారు.

ప్రజల్లో విపత్తుల నిర్వహణపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక అవగాహన వీడియోలు రూపొందించి వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఖమ్మం జనరల్ ఆస్పత్రి వద్ద వరదలలో ఎవరైనా చిక్కుకుంటే వారిని సంరక్షించి వైద్య సేవలు అందించేలా మాక్ ఎక్సర్సైజ్ చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఎదులాపురం మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, ఎస్డిఆర్ఎఫ్ 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ బి. మరియాదాస్, ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఏఎంవిఐ, టీజీ ఎన్పిడిసిఎల్, వైద్య, ఆరోగ్య శాఖ, పశు సంవర్ధక శాఖ, మునిసిపల్, రెవెన్యూ, సివిల్ సప్లై, పోలీస్, సంబంధిత శాఖల అధికారులు, రెస్క్యూ బృందాలు, ఆపద మిత్ర వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**ములకలపల్లి మే 19 జనంసాక్షి:**
మండలం రాజుపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆ స్థావరం పై దాడులు నిర్వహించి ముగ్గురిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారి వద్ద నుండి 3,300 రూపాయల నగదు, మూడు సెల్ ఫోన్లు, ఒక బైక్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఎస్సై మధుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈ నెల 31న పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికలు

### ఎన్నికల బరిలో ఆరుగురు అభ్యర్థులు



**సూర్యాపేట(జనంసాక్షి):**
ఈ నెల 31న జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికలను నిర్వహించనున్నట్లు ఎన్నికల నిర్వహణ అధికారులు తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 17న వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికలకు నామినేషన్లను స్వీకరించినట్లు తెలిపారు.మొత్తం 11 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినట్లు చెప్పారు.సోమవారం జరిగిన నామినేషన్ల ఉపసంహరణలో ఐదుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు పేర్కొన్నారు.దీంతో మిగిలిన ఆరుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ప్రకటించారు. బెలిదే శ్రీనివాసులు, బిక్కుమళ్ల ఉపేందర్, కలకోట లక్ష్మయ్య, కుక్కడపు శ్రీనివాసరావు, మీలా వంశీ, మిట్టపల్లి రమేష్ పోటీలో ఉన్నట్లు తెలిపారు.ఈ నెల 31న జరిగే ఎన్నికల్లో ఓటు వేసే వారు తమ వెంట ఆధార్ కార్డును తీసుకురావాలని తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### -కలకోట లక్ష్మయ్య

సూర్యాపేట(జనంసాక్షి):
ఈ నెల 31న జరిగే సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి కలకోట లక్ష్మయ్య కోరారు.సోమవారం జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు వెంపటి పురుషోత్తం, ఉప్పలంచు కృష్ణ వారి నామినేషన్లను ఉపసంహరించుకొని తనకు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు.ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే తాను ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను చిత్తశుద్ధితో అమలు చేస్తానని చెప్పారు.పట్టణంలోని నిరుపేద ఆర్యవైశ్యులకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.పట్టణ ఆర్యవైశ్య సంఘ అభివృద్ధి తన లక్ష్యమన్నారు. పేదలకు అండగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 31న జరిగే ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్ష ఎన్నికల్లో పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో వెంపటి పురుషోత్తం, ఉప్పలంచు కృష్ణ, యామా సంతోష్, శ్రీరంగం రాము,వెంపటి రమేష్, ప్రసాద్, వెంపటి శబరినాథ్ తదితరులు పాల్గొన్నారు.





## ఆరోగ్యం అందరి బాధ్యత

### బూర్గంపహాడ్ లో 2కె రన్ విజయవంతం

బూర్గంపహాడ్ మే 18 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేటి ఆధునిక యుగంలో మానవ జీవనశైలిలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని...ఈ క్రమంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యతని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ లో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన 2కె రన్ విజయవంతమైంది. బూర్గంపహాడ్ సెంటర్ నుంచి నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామశివారు గొమ్మూరు వరకు, అక్కడి నుంచి తిరిగి మండల కేంద్రంలో అంబేడ్కర్ సెంటర్ వరకు 2కె రన్ సాగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతిఒక్కరికీ వ్యాయామం ఎంతో అవసరమని, శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి ఇలాంటి 2కె రన్లు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. 2కె రన్లో ప్రజాప్రతినిధులు, పోలీసుశాఖ, పంచాయతీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మేదా ప్రసాద్, దేవసింగ్, బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్న, ఎంపీడీవో కార్యాలయ, పంచాయతీ సిబ్బంది, యువత, చిన్నారులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులకు పర్మినెంట్ హోదా ఇవ్వాలి : పున్నంచంద్



**బూర్గంపహాడ్ మే 18 (జనంసాక్షి)**
గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పర్మినెంట్ హోదా ఇవ్వాలని, కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలను వర్తింపచేయాలని తెలంగాణ రైతుకూలీ సంఘం నాయకులు డి.పున్నంచంద్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 2024లో ప్రభుత్వం నిర్వహించిన సామాజిక కుటుంబసర్వే ఆధారంగా గ్రామాల జనాభాను పరిగణనలోకి తీసుకుని పారిశుధ్య సిబ్బందిని అధికారికంగా గుర్తించాలన్నారు. ప్రస్తుతం పని సమయంలో ప్రమాదాలు జరిగినా వైద్యఖర్చులను కార్మికులే భరించాల్సి వస్తుందని, మెడికల్ సెలవులు లేకపోవడం వల్ల జీతం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని పంచాయతీల్లో నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడం, 2011 జనాభా లెక్కల ప్రకారం సిబ్బంది నియామకాలు జరగడం వల్ల పెరిగిన జనాభాకు అనుగుణంగా సిబ్బంది కొరత ఏర్పడిందన్నారు. కేంద్ర జనాభా లెక్కల ఆధారంగా నియామకాలు చేయడం వల్ల కార్మికులకు అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వం 2024లో నిర్వహించిన కులజనగణన లెక్కల ప్రకారం సిబ్బందిని నియమించి వారికి కార్మిక హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.

## యోగాతో ఆరోగ్యమే మహాభాగ్యం

### ఆరోగ్య చైతన్యానికి వాక్‌థాన్: ఇంచార్జ్ ఎంపీడీవో ఏ. సత్యనారాయణ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, మే 18 (జనం సాక్షి):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం మరియు బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ సంయుక్తంగా పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ఏ. సత్యనారాయణ రెడ్డి పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, యోగా సభ్యులతో కలిసి 2 కిలోమీటర్ల వాక్‌థాన్ నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో మహిళా ఎస్సై లైలా, ఎంపీవో మజీద్, సర్పంచులు సిలువేరు లక్ష్మయ్య, ఆర్ల కావ్య వెంకటేష్, ఉపసర్పంచులు కేసారం మధుసూదన్ రెడ్డి, పూజిత సంపత్ రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జి. రజిత, కె. శ్రీనివాస్, యాదగిరి, ఎండీ రఫీ, శ్రీకాంత్, ఆర్. నరేష్, సుమలత, అరుణ, సునీత, సరిత రెడ్డి, బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ అధ్యక్షులు సీత



భాస్కర్, ఉపాధ్యక్షులు లింగస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల రామకృష్ణ, సహాయ కార్యదర్శులు దోర్నాల బాలరత్నం, రణం రాజశేఖర్, కోశాధికారి కొండమడుగు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఆర్డీఓగా పి పద్మప్రియ బాధ్యతలు స్వీకరణ



**దేవరకొండ, మే 18 (జనంసాక్షి):** దేవరకొండ ఆర్డీఓగా పి. పద్మప్రియ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సాధారణ బదిలీలలో భాగంగా హెచ్ ఎం డి ఏ హైదరాబాద్ డిప్యూటీ కలెక్టర్ నుండి ఇక్కడికి బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్. రమణ రెడ్డి బదిలీపై మిర్యాలగూడ కు వెళ్లారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయ సిబ్బంది నూతన ఆర్డీఓకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం నూతన ఆర్డీవో మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించుటలో అందరూ చిత్తశుద్ధితో తమ విధులను కొనసాగించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేరేంతవరకు నిరంతరం తమ విధులను నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ మొహమ్మద్ అయ్యూబ్ ఖాన్ వీరితోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఐజెయు సభ్యత్వ నమోదు కార్యక్రమం

**పి.ఏ.పల్లి,మే 18(జనంసాక్షి )**
తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం నాడు చేపట్టారు.టి యు డబ్ల్యూ జే నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదే గిరిధర్ రావు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పి.ఏ.పల్లి మండలం అంగడిపేట స్టేజీ వద్ద జర్నలిస్ట్ సభ్యత్వ నమోదు చేసి సభ్యులకు సభ్యత్వాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేకరుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని,సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర నాయకులను తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.నల్గొండ జిల్లా ఐ జె యు సభ్యులు గణపురం శంకర్-ప్రజామార్గం,దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ మద్దిమడుగు అచ్యుత్ కుమార్-దిశ,భాషిపాక రవి-రవితేజం,పోతం సహదేవుడు-ప్రజాపోరు,ధర్మాపురం అమరేందర్-జనంసాక్షి,గుండాల వెంకటయ్య- ఆంధ్రజ్యోతి,నీలం తిరుమలేష్-అక్షిత, రమణ- జనంన్యూస్,మంద నాగరాజు-ఆంధ్రప్రభ,బొడుగుల కృష్ణయ్య-ప్రజాకలం,జెల్ల పురుషోత్తం-క్రైం మిర్రర్,తదితరులు పాల్గొన్నారు.



# తారు రోడ్డు వేయాలని ఎమ్మెల్యేకు వినతి

## ○ విన్నవించిన ఆరు గ్రామాల సర్పంచులు

**మునగాల, మే 18(జనంసాక్షి):**
కోదాడ నుంచి రామాపురం, నరసింహాపురం, ఆర్లగూడెం, రామచంద్రనగర్ నుంచి కొండాపురం వరకు ఉన్న రోడ్డు గుంతల మయంగా మారి ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నిధులు మంజూరు చేసి తారు రోడ్డు నిర్మాణం చేపట్టి ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులు తొలగించాలని ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డిని ఆరు గ్రామాల సర్పంచులు వేర్వేరు పత్రాలలో తమ సమస్యలను రాసి విజ్ఞప్తి చేశారు. సోమవారం మోతే మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డిని కలిసి వినతిపత్రాలను సమర్పించారు. ద్వారకా నగర్ నుంచి నరసింహాపురం వరకు, నరసింహాపురం నుంచి ఆకుపాముల వరకు బీటీ రోడ్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సానుకూలంగా స్పందించి, ఆయా రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని, అదేవిధంగా



ఆయా గ్రామాల అభివృద్ధికి ఆమె ప్రత్యేక నిధుల నుంచి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాముల సర్పంచ్ విలాసకవి వసుంధర రమేష్ రాజు, కోదండరామపురం సర్పంచ్ బొబ్బిలి లావణ్య వెంకటరెడ్డి, రామాపురం సర్పంచ్ వేమూరి సతీష్, ఆర్లెగూడెం సర్పంచ్ గొర్రె సమతనాగరాజు, రామచంద్రనగర్ సర్పంచ్ పాయల నాగరాజు, నర్సింహాపురం ఉపసర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, ఆకుపాముల మాజీ సర్పంచ్ కేశగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఉష్ణోగ్రత దృష్ట్యా ఉపాధి కూలీలు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## ఎంపీడీవో జలంధర్ రెడ్డి

**వలిగొండ, మే 18 (జనంసాక్షి)**
మండల ఎంపీడీవో ఎంపీడీవో జలంధర్ రెడ్డి జనాభా లెక్కల కార్యక్రమంలో భాగంగా నాతాల్లగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి తో కలిసి గ్రామంలోని ప్రజలను కలిసి జనాభా లెక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి, పనుల లభ్యతపై వివరాలు తెలుసుకున్నారు రోజు వంద కూలీలు ఉదయం 6 గంటల వరకు హాజరు కావాలని తెలిపారు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తో కలిసి ఫీల్డర్ వర్క్ పర్యవేక్షించారు. కూలీలకు టెంట్, తాగటానికి మంచి నీరు మిగతా వసతులు ఉండేలా చూసుకోవాలని తెలిపారు, రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో కూలీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

## ఎంపీవో కె. శ్రీదేవి, ఎంఈఓ ఎం. శ్రీనివాస్



**ఖమ్మం రూరల్, మే 18 (జనంసాక్షి).**
ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని, యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఎంపీవో కె. శ్రీదేవి, ఎంఈఓ ఎం.శ్రీనివాస్ పేర్కొన్నారు.ఖమ్మం రూరల్ మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సోమవారం 99 రోజుల ప్రణాళికలో భాగంగా యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ వేగినాటి విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన యోగా శిబిరంలో స్థానిక యువతతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా ఆసనాలు, ప్రాణాయామాలు నిర్వహిస్తూ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన "టూ కే రన్" కార్యక్రమం ఆకట్టుకుంది.అనంతరం ఎంపీవో కె. శ్రీదేవి, ఎంఈఓ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా ఎంతో అవసరమని సూచించారు. ప్రజలు ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామస్థాయిలో ప్రజలకు ఉపయోగపడే పలు అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

**-సర్పంచ్‌కు అభినందనలు.**

ఇంత పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సర్పంచ్ వేగినాటి విజయ్ కుమార్‌ను ఎంపీవో, ఎంఈఓలు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏవో ఉమా నాగేష్, పీఆర్ ఏఈ శ్రీనివాసరావు, ఏపీఓ శ్రీదేవి, ఎస్సై రాజారావు, ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాసరావు, సర్పంచ్లు బండి సతీష్, బత్తిని మహేష్, ఉప సర్పంచ్ కోళ్లపూడి సుమతి, పీడీ విజయ్ కుమార్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది రవీందర్, విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు తిలక్ కిషోర్, సునీత, మౌనిక, కాంతారావు, భాస్కర్, కిరణ్ కుమార్, సురేందర్, కోటి, జీపీవో పద్మ, గ్రామ పెద్దలు యడ్లపల్లి వెంకటరామయ్య, రెంటాల నాగేశ్వరావు, బేతంపూడి నాగరాజు, కోట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

○ హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలో ముమ్మర తనిఖీలు
○ వలస కార్మికులకు ప్రత్యేక కౌన్సిలింగ్
○ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు



**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తప్పవని హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు అన్నారు. సోమవారం హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు, సబ్ ఇన్స్పెక్టర్ చలికంటి నరేష్ ల ఆధ్వర్యంలో వలస కార్మికులకు పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. గత సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలోని హుజూర్ నగర్, గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి నందు హుజూర్ నగర్, గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి బేకరీలు, టీ స్టాల్సు, హోటల్స్, రైస్ మిల్లులు, ఇటుక బట్టీల్లో పనిచేసే కేరళ, ఒరిస్సా, చత్తీస్గడ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులైనటువంటి 35 మందిని సత్ప్రవర్తన నిమిత్తమై పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. దాంతోపాటు వారందరినీ కూడా హుజూర్ నగర్ తాసిల్దార్ వద్ద బైండోవర్ చేశారు. దాంతోపాటు వారి ఫింగర్ ప్రింట్స్ ను, ఆధార్ కార్డు కూడా కలెక్ట్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి స్థానికంగా వివిధ రంగాల్లో స్థిరపడిన కార్మికుల పూర్తి సమాచారాన్ని నమోదు చేసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా వలస కార్మికుల ఆధార్ కార్డు వివరాలను పరిశీలించి, వారి వేలిముద్రలను (ఫింగర్ ప్రింట్స్) ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. స్థానికంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచేందుకు ఈ చర్యలు దోహదపడతాయన్నారు. ఇదే క్రమంలో పాత నేర చరిత్ర, అనుమానాస్పద ప్రవర్తన కలిగిన వారిని గుర్తించి, వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు సీఐ చరమంద రాజు తెలిపారు.

# పెద్దవూర నూతన ఎస్ఐ గాబాధ్యతలు స్వీకరించినఎస్ఐ గోపాలరావు





**పెద్దవూర మే 18 ( జనంసాక్షి )**
పెద్దవూర పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా నియమితులైనా ఎస్ఐ గోపాలరావు సోమవారం స్టేషన్ లో బాధ్యత లు స్వీకరించారు. స్టేషన్ సిబ్బంది వారిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పెద్దవూర పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. గ్రామాల ప్రజలు కూడా శాంతి భద్రతలు కాపాడుతూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు సేంద్రియ వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం

**మునగాల, మే 18(జనంసాక్షి):**
వ్యవసాయ శాస్త్రవేత్తలతో నేడు రైతులకు మునగాల, ఆకుపాముల, రేపాల గ్రామాలలోని రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగే రైతు నేస్తం శిక్షణ కార్యక్రమంలో రైతులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని సోమవారం మండల వ్యవసాయధికారి బి. రాజు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సేంద్రియ వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, రైతులు మూడు రైతువేదికలలో జరిగే వీడియో కాన్ఫరెన్స్ లలో ఏదో ఒక సెంటర్ లో పాల్గొనాలని ఆయన కోరారు.



## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

# ఆడపిల్లను ఎదగనిద్దాం

### ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచ్ ఒగ్గు రవి

**పెన్ పహాడ్ మే 18 (జనంసాక్షి) :**
బాల్యవివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వగ్గు సోమన్న, సర్పంచ్ ఒగ్గు రవి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది,సెర్ప్ కార్యాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, కిశోర బాలికలు, మహిళలతో బాల్య వివాహాలు నిర్మూలించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలలోపు అబ్బాయికి 21 సంవత్సరాలలోపు పెళ్లిలు చేస్తే చట్టప్రకారం నేరం అట్టి పెళ్లిలో పాల్గొన్న పురోహితులకు పాస్టర్లకు మత పెద్దలకు చట్ట ప్రకారం శిక్షకు పాత్రులు అవుతారు మైనర్ బాలిక పెళ్లిళ్లు చేస్తున్నట్టు ముందస్తు సమాచారం తెలిస్తే వెంటనే 1098, 100 కు సమాచారం అందించాలని తెలిపారు. పిల్లల హక్కు లను కాపాడి వారి బంగారు భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఏఎన్ఎం వీరమ్మ, వివో ఏ శనగాని మమత, కారోబార్ కట్టోజుశ్రవణ్,ఆశ కార్యకర్త వెంకటరమణ, కవిత, కిశోర బాలికలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు...



## వి ఎం బంజర్ పీఎం శ్రీ పాఠశాలలోజరుగుతున్న వేసవి శిబిరాన్ని పరిశీలించిన ఏఎంఓ

**పెనుబల్లి మే 18( జనంసాక్షి)**
పెనుబల్లి మండలం వి ఎం బంజర్ పిఎం శ్రీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జరుగుతున్న వేసవి శిబిరాన్ని సోమవారం ఏ ఎం ఓ పెసర ప్రభాకర్ రెడ్డి,జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ పరిశీలించారు. పాఠశాల లో విద్యార్థుల సృజనాత్మకత, ప్రతిభా పాటవాలను పెంపొందించడమే లక్ష్యంగా మే 11 నుండి మే 25 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక సమ్మర్ క్యాంప్ ను జిల్లా అసిస్టెంట్ మోనిటరింగ్ ఆఫీసర్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ పాఠశాలను సందర్శించి సమ్మర్ క్యాంప్ నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు.?ఈ సందర్భంగా క్యాంపులో విద్యార్థులు నేర్చుకుంటున్న వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు.?ఈ సందర్భంగా ఏఎంఓ మాట్లాడుతూవేసవి సెలవుల్లో విద్యార్థులు తమ సమయాన్ని వృథా చేసుకోకుండా, ఇలాంటి క్యాంపుల ద్వారా కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం అభినందనీయమని తెలిపారు.క్యాంపుకు విద్యార్థులు హాజరవుతుండటం, ఇన్స్ట్రక్టర్లు క్రమం తప్పకుండా వచ్చి శిక్షణ ఇస్తుండటం పట్ల పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు.విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ వేసవి శిబిరం ఎంతగానో దోహదపడుతుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ సత్యనారాయణ సమ్మర్ క్యాంప్ లో విద్యార్థులకు అందిస్తున్న యోగా,ధ్యానం, సంగీతం,నృత్యం, డ్రాయింగ్ కథలు చెప్పడం, చెస్,ఇండోర్ గేమ్స్ వంటి వివిధ యాక్టివిటీల వివరాలను, అలాగే విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం స్నాక్స్ వివరాలను జిల్లా అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఇన్స్ట్రక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్మశాన వాటిక సమస్యపై తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

**ఖమ్మం రూరల్,మే 18 (జనంసాక్షి):**
ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట గ్రామంలో స్మశాన వాటిక సమస్యను గ్రామస్థులు సోమవారం తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ ప్రతినిధులు, స్థానికులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.గ్రామంలో స్మశాన వాటికకు సరైన స్థలం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులకు వివరించారు. సమస్యను విన్న తహసీల్దార్ సానుకూలంగా స్పందించి, గ్రామానికి సమీపంలో సుమారు ఎకరం భూమిని స్మశాన వాటిక కోసం కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అదేవిధంగా, సంబంధిత భూమిని పరిశీలించేందుకు త్వరలో గ్రామస్థులతో కలిసి ఒకరోజు స్థల పరిశీలన నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. ఆ తేదీని ముందస్తుగా గ్రామ ప్రజలకు తెలియజేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో నందిగామ కృష్ణ, శీలం రవికుమార్, మేకల ఉదయ్ కుమార్, గొర్రె నవీన్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం

**మునుగోడు, మే 18,( జనంసాక్షి)**
మునుగోడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు మంగళవారం తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు, లేబర్ కార్డు, అబాకార్డుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమంలో తపాలా శాఖ అధికారి వాళ్లు విషయాలపై వివరించ నున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు తమతో పాటు ఆధార్ కార్డును తీసుకొని రావాలని ఆయన తెలిపారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి..

**కనగల్లు, మే 18 (జనంసాక్షి)**



కేంద్రాలను ప్రారంభించి నెలలు గడుస్తున్న నిల్వ ఉన్న ధాన్యం రాశులను కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని బిజెపి జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రేగట్టే బుడుమర్లపల్లి లచ్చగడెం చెట్ల చెన్నారం గ్రామాలలోని ఐకెపి కేంద్రాలను మండల పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన వరి పంటను కొనుగోలు చేయడంలో కాలయాపన జరుగుతున్నందున అకాల వర్షాలు వస్తే రైతుల పరిస్థితి ఏమిటని అధికారులను ప్రశ్నించారు. మిల్లర్లు అధికారులతో కుమ్మక్కై గోదాములు కాళీ లేవని కుంటి సాకులు చూపుతున్నారని తెలిపారు. తాలు ఉందని తరుగు ను రైతులు భరిస్తేనే కొనుగోలు చేస్తామని మొండికేసి మాట్లాడుతూ రైతులను నిలువున దోపిడీ చేస్తున్న మిల్లర్లపై చర్యలు ఏవనిప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఎంత ధాన్యానైనా మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందని చలనం లేని ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని నాలుగు రోజుల క్రితం మంత్రులు ఆగమేఘాలమీద పర్యటన చేసి పది రోజులలో కేంద్రాలలో ఒక గింజ మిగలకుండా కొనుగోలు చేస్తామని ఉపన్యాసాలు ఇచ్చారే తప్ప ఆచరణలో మాత్రం అమలు కావడం లేదని ఎద్దేవా చేశారు. ఆయన వెంట రాష్ట్ర పార్టీ కౌన్సిల్ సభ్యుడు పిండి పాపిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పులకరం బిక్షం, మండల అధ్యక్షులు బిక్షం, ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న, జిల్లా చేనేత కన్వీనర్ తీరం దాస్ కనకయ్య, ఓ బి సి జిల్లా సభ్యులు భిక్షమాచారి, రైతులు ఉన్నారు.

## తెలంగాణ ఏప్సెట్ ఫలితాల్లో గౌతమి విద్యార్థుల ప్రభంజనం..

**నల్లగొండ,మే 18,(జనం సాక్షి):**
తెలంగాణ ఎప్సెట్ ఫలితాల్లో నల్లగొండకు చెందిన గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి జిల్లాకు మరోసారి గౌరవం తీసుకొచ్చారు. ఇంజనీరింగ్ విభాగంలో పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి మెరుగైన ర్యాంకులను కైవసం చేసుకోవడంతో కళాశాలలో ఆనంద వాతావరణం నెలకొంది.విద్యార్థుల్లో సాత్విక్ రెడ్డి 873 ర్యాంకు, సోమేశ్వరి 929, వైష్ణవి కె 954, మలీహ తస్నీమ్ 1361, సౌమ్య కె 2026, అనుష్న శ్రీయం 2643, బి. మధుప్రియ 3267, తితీక్ష్య వై 3280, హీబా మైరుక్ 3292, మదీహ తస్నీమ్ 3663, బుప్రా 4424, జి. శివ 5916, సింధూజ జి 6163, అజీజుర్ రహమాన్ 7339, నీరజ్ నారాయణ 9267, స్రావ్య పి 9384, అయాన్ యండి 9620, లహరిక కె 10781, హేమ చందర్ 10795, అస్రిత జి 11271, సాయి ప్రణీత్ రెడ్డి 11970, శ్రీహన్ సంతోష్ రెడ్డి బి 13042, తేజితా కె 13289, మేఘన యం 13345, భానుమతి కె 14459, అను డి 14565, అమూల్య కె 14745, సాయి హర్ష ఎస్ 15300, నాగ సంజన వి 15502, రాకేష్ కె 17428, లహరి యం 17706, తేజస్వినీ ఎన్ 17944, సిరి ఎం 18623, ఆఫియా నాజ్ 18838, శివ దీక్షిత ఎం 19000, సుష్య ఇ 19118, యోగితా రాజ్ పై 19256 ర్యాంకులు సాధించారు.విద్యార్థుల ఈ ఘన విజయంపై కళాశాల యాజమాన్యం కాసర్ల వెంకట్ రెడ్డి, చల్లా వెంకట రమణ, కొమ్మిడి రఘుపాల్ రెడ్డి, పుట్టా వెంకట రమణారెడ్డి అభినందనలు తెలిపారు. క్రమశిక్షణతో చదువుతూ విద్యార్థులు సాధించిన ఈ ఫలితాలు గౌతమి కళాశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనమని వారు పేర్కొన్నారు.

# ప్రతిభ తో ప్రగతి జూనియర్ కళాశాల ప్రభంజనం..

**నల్లగొండ,మే 18,(జనం సాక్షి):**
నల్లగొండ పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ రోజు ప్రకటించిన ఈఏపి సెట్ 2026 ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. జిల్లాలో ఇప్పటివరకు ఏ కళాశాల సాధించని విధంగా భారీ సంఖ్యలో టాప్ ర్యాంకులు సాధించి ప్రగతి జూనియర్ కళాశాల మరోసారి తన ప్రతిష్టను చాటుకుంది.కళాశాలకు చెందిన విద్యార్థి తేజ్ వీర్ రాష్ట్ర స్థాయిలో 1203 ర్యాంకు సాధించి కళాశాల తరఫున ప్రథమ స్థానంలో నిలిచాడు. అదే విధంగా డి. భవాని 1818, ఎం. శ్రీవల్లి 3150, పి. భువిశ్రీ 3361, సిహెచ్. సుహాస్ 3469, కె. సాత్విక్ 3611, వా. మణిదీప్ 3693, ఎం. శివ 3756, ఎం. అక్షిత 4221, బి. వెన్నెల 4487, ఎం. అనన్య 4494, కె. రంజిత 4614, ఎన్. గీతాంజలి 4791,ఎం. భానుకృతిక 5764, ఎం. శ్రీ సాయి తులసి 6103, ఎన్. వనిత 6229, డి. అభిషేక్ 6767, తంజిల్లా ఫిరోదోస్ 6884, సిహెచ్. తేజస్విని 6931, ఎ. ప్రియదర్శిని 8768, జీ. స్నేహ రెడ్డి 8983, కె. మానస 9476, కె. అక్షర 9893, ఏ. శ్రీజ 9933 ర్యాంకులు సాధించి కళాశాలకు కీర్తి తీసుకువచ్చారు.ముఖ్యంగా 15 వేల లోపు ర్యాంకులను మొత్తం 40 మంది విద్యార్థులు సాధించడం విశేషం. ఈ ఫలితాలతో ప్రగతి జూనియర్ కళాశాల నల్లగొండ జిల్లాలో అగ్రగామి విద్యాసంస్థగా మరోసారి నిలిచిందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల కష్టపాటు, తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపక బృందం అంకితభావం కలిసి ఈ విజయానికి కారణమయ్యాయని కళాశాల యాజమాన్యం పేర్కొంది.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని కళాశాల చైర్మన్ చందా కృష్ణమూర్తి, డైరెక్టర్లు ఎ. నరేందర్ బాబు, ఎన్. శశిధర్రావు, చందా శ్రీనివాస్, పైళ్ళ రమేష్ రెడ్డి అభినందించారు. విద్యార్థులకు ప్రణాళికాబద్ధమైన బోధన, నిరంతర పరీక్షలు, వ్యక్తిగత పర్యవేక్షణ, క్రమశిక్షణతో కూడిన విద్యా విధానమే ఈ అద్భుత ఫలితాలకు కారణమని వారు తెలిపారు.అంకితభావంతో పనిచేసిన అధ్యాపక బృందం, విద్యార్థుల పట్టుదల, యాజమాన్యం అందించిన సౌకర్యాల ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రాష్ట్ర స్థాయిలో మరిన్ని అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రగతి జూనియర్ కళాశాల ముందుకు సాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



## జీవ నియంత్రణ కారకాలతో పంటలలో రసాయన వినియోగం తగ్గింపు సాధ్యం

**చంద్రుగొండ, మే 18 (జనంసాక్షి):**
వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. జె. హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం చంద్రుగొండ మండలంలోని రావికంపాడు గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. ఐ.వి. శ్రీనివాస్ రెడ్డి, డి. స్రవంతి పాల్గొని రైతులకు పలు వ్యవసాయ సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. ఐ.వి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జీవ నియంత్రణ కారకాలు, జీవన ఎరువులను క్రమం తప్పకుండా వినియోగించడం ద్వారా పంటలలో చీడపీడల నివారణతో పాటు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్‌తో పాటు ఇతర పంటలలో నత్రజని ఎరువుల యాజమాన్యం, నీటి సంరక్షణ పద్ధతులపై రైతులకు వివరించారు. డి. స్రవంతి మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల వినియోగాన్ని తప్పనిసరిగా పెంచుకోవాలని సూచించారు. భూసార పరీక్షలు నిర్వహించుకోవడం ద్వారా పంటలకు అవసరమైన ఎరువుల వినియోగాన్ని సక్రమంగా నిర్ణయించుకోవచ్చని తెలిపారు. అలాగే నీటి కుంటలు ఏర్పాటు చేసుకొని వర్షాభావ పరిస్థితుల్లో ఆ నీటిని పంటలకు వినియోగించుకోవాలని సూచించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. వినయ్, పోకలగూడెం సర్పంచ్ జి. బాబు, వ్యవసాయ విస్తరణ అధికారులు నరేష్, అరుణ, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## చంద్రుగొండ పునఃప్రారంభమైన హోమియోపతి ఉచిత మందుల పంపిణీ

**హోమియోపతి వైద్యానికి ఉచితంగా మందులు మన ప్రభుత్వ వైద్యశాలలో**

**చంద్రుగొండ,మే 18 (జనంసాక్షి ):**
చంద్రుగొండ ప్రభుత్వ వైద్యశాలలో గతంలో హోమియోపతి వైద్యం ద్వారా అనేకమంది రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసి తమ దీర్ఘకాలిక రోగాలకు మందులు పొందిన వారు గత ఆరు నెలలుగా ప్రభుత్వ హోమియోపతి వైద్యశాలలో డాక్టర్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న వారికి ఒక గుడ్ న్యూస్. గతంలో కలకలలాడిన ఈ హోమియోపతి వైద్యశాల లో ఉచితంగా గతంలో వైద్యం చేయించుకున్న వారు మందులు పొందే అవకాశం గత 16 సంవత్సరాలుగా ఫార్మాసిస్టుగా పనిచేస్తున్న జ్యోతి ఆధ్వర్యంలో లభిస్తుండటం శు భవార్త గా చెప్పుకోవచ్చు. గతంలో మందులు వాడిన వారు తమ రుగ్మతులను ఫార్మసిస్ట్ జ్యోతి కి తెలియజేస్తూ గతంలో వారు తీసుకున్న మందులను తెలియజేసి అప్పటి ఉన్న చీటీలను అందజేసిన వారికి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని ఫార్మసిస్ట్ జ్యోతి తెలిపారు. ఎంతోమంది గతంలో వైద్యం పొందిన వారు ఇక్కడ పనిచేసిన డాక్టర్ బదిలీపై వెళ్లడంతో ఇబ్బంది పడుతున్న వారికి ఉచితంగా హోమియోపతి మందులు అందజేసేందుకు ప్రతిరోజు ప్రభుత్వ దవాఖానాలో గతంలో మాదిరిగానే మందులు లభిస్తున్నాయి. ఫార్మాసిస్టు జ్యోతి తో పాటు గత పదహారు సంవత్సరాలుగా పనిచేస్తున్న అక్కులయ్య చేదోడువాదోడుగా ఉంటూ పని చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటున్నారు. ఈ అవకాశాన్ని హోమియోపతి వైద్యం చేయించుకున్న వారు మరల వినియోగించుకోవడానికి చంద్రుగొండ ప్రభుత్వ వైద్యశాలకు రావాల్సి ఉంటుంది.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం

**2కె రన్ లో పాల్గొన్న మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్**



**మణుగూరు, మే 18 (జనంసాక్షి):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో యువత వారోత్సవాలు నిర్వహించారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు జెండా ఊపి 2 కె రన్ ప్రారంభించారు. జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ... యువత ప్రతి రోజూ క్రీడల్లో పాల్గొనాలి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వ్యాయామం చేయాలి ఎందుకంటే రోజు వారి దిన చర్యల్లో భాగంగా ఎక్కువ సేపు కూర్చోటం వల్ల రక్త ప్రసరణ జరగదు దీంతో అనారోగ్యానికి గురవుతారు. పెద్దలకు, యువతకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వాన్ని, ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయని అన్నారు. విదార్థులకు క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఐక్యత, పోటీతత్వం అలవర్చుకోవడం జరుగుతుందని, సూచించారు. ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ యువత ప్రతిభను ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పల్నాటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు, ఎం ఈ ఓ స్వర్ణ జ్యోతి, కోటేశ్వర రావు, డిటి రామ రావు,సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ ,మాధవి, కార్యదర్శి శ్రీకాంత్,కాంగ్రెస్ నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 2కె రన్ విజయవంతం

**ములకలపల్లి మే 19 జనంసాక్షి :**
ప్రజా పాలన ప్రగతి నివేదిక -99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈ నెల 18 నుండి 23 వరకు నిర్వహిస్తున్న యువజన వారోత్సవాలలో భాగంగా ఈరోజు 2ఐ రన్ నిర్వహిచడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ములకలపల్లి సర్పంచ్ కొరసా చంద్రలేఖ లాంచనంగా ప్రారంభించారు. జడ్పీ హైస్కూల్ నుండి బస్టాండ్ వరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సర్పంచ్ కొరసా చంద్రలేఖ మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని తీసుకొస్తాయని అన్నారు. అనంతరం యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో రామారావు తో పాటు ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.






## అమృత్ పనులు వేగవంతం చేయాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
సూర్యాపేట పట్టణంలో అమృత్ 2.0 పథకం కింద రూ.316 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాధి అధికారులను, ఏజెన్సీలను ఆదేశించారు.సోమవారం పబ్లిక్ హెల్త్ ఎస్ఈ కె.వెంకటేశ్వర్‌రావుతో కలిసి 33, 44, 45, 46, 47వ వార్డుల్లో జరుగుతున్న యూజీడీ పనులను ఆమె పరిశీలించారు.పనులు పూర్తయిన ప్రాంతాల్లో రిస్టోరేషన్ సక్రమంగా చేయక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.సీసీ రోడ్ల మధ్యలో గుంతలు ఏర్పడి వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు.తవ్విన ప్రాంతాల్లో వెంటనే రోడ్లను పునరుద్ధరించాలని సూచించారు.రానున్న వర్షాకాలానికి ముందే, పాఠశాలలు పునర్ ప్రారంభమయ్యేలోపు అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ముఖ్యంగా మ్యాన్‌హోల్స్ నిర్మాణాన్ని వేగవంతం చేసి, డ్రైనేజ్ నీరు సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ ఎస్ఈ కె.వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ పట్టణంలో యూజీడీ పనులను వేగంగా పూర్తి చేసేందుకు కాంట్రాక్ట్ ఏజెన్సీలు మ్యాన్‌పవర్‌ను పెంచాలని ఆదేశించారు.తవ్విన ప్రాంతాల్లో వెంటనే రిస్టోరేషన్ పనులు చేపట్టి రోడ్లపై గుంతలు లేకుండా చూడాలన్నారు.యూజీడీ పనుల సమయంలో వాటర్ సప్లై పైప్‌లైన్లు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దెబ్బతిన్నచో వెంటనే మరమ్మతులు చేయాలని సూచించారు. మ్యాన్‌హోల్స్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరైన లెవెలింగ్‌తో నిర్మించాలన్నారు.ఒప్పంద గడువులోపు పనులు పూర్తి చేయాలని ఏజెన్సీలకు స్పష్టం చేశారు.పనుల పురోగతిపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని, పబ్లిక్ హెల్త్ ఇంజినీర్లు ఫీల్డ్‌లో ఉండి నేరుగా పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంత రెడ్డి, ఈఈ ఎం.కిరణ్, డిఈలు సత్యారావు, రమాదేవి, అనిల్ ,మున్సిపల్ కౌన్సిలర్లు కుమ్మరి కుంట్ల వేణు, నాగుల వాసు, గుణగంటి హైమ సతీష్, ఏఈ తిరుమల్లయ్య, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, రంజిత్, వర్క్ ఏజెన్సీ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పంట పొలాల రక్షణ పొందడానికి అవగాహన



**టేకులపల్లి, మే 18(జనంసాక్షి):**
కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో టేకులపల్లి మండలంలోని తొమ్మిదవ మైలు తండా, సాయన్న పేట గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్, సకశేరుకాలు చీడపీడల యజమాన్యం విభాగం వారి సహకారం తో పంట పొలాల్లో అడవి పందుల బెడద, కోతుల బెడద నుంచి పంటను రక్షించుకోవడానికి అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. సునీత దేవి, సీనియర్ శాస్త్రవేత్త రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజన ఉపప్రణాళిక పథకంలో భాగంగా ఎంపిక చేసిన 20మంది రైతులకు కోతుల బెడద నుంచి కాపాడటానికి మంకీ గన్స్ ఇస్తున్నామని, వీటిని రైతులు సక్రమంగా వాడుకొని కూరగాయపంటలను వరి పొలాలను మొక్కజొన్న పంటలను కోతులు,అడవి పందుల బెడద నుంచి కాపాడుకోవచ్చని సూచించారు. వీటిని సక్రమంగా వినియోగించుకుంటే రానున్న రోజుల్లో పెద్ద మొత్తంలో రైతులకు వీటిని అందించడానికి ముందుకు వస్తామని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కృషిజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. టి. భారత్ మాట్లాడుతూ రైతులు గత కొన్ని సంవత్సరాలుగా పంటలను పండించే క్రమంలో కోతుల వలన అదే విధంగా అడవి పందుల బెడద వలన చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని తమ దృష్టికి తీసుకురావడం ద్వారా ఈ రోజున మంకీ గన్స్అడవి పందుల వలలు పంపిణి కొరకు 9వ మైలు తండా, సాయన్నపేట గ్రామాలను ఎంపిక చేసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రైతులు పంటలలో దిగుబడిని ఎక్కువ పొందాలని ఆశతో మోతాదుకు మించి ఎరువులను వాడుకుంటున్నా రని తద్వారా భూసారం తగ్గిపోతుంది అని కూడా రైతులకు తెలియపరచడం జరిగినది. డా. శ్రీనివాస్ రెడ్డి, శాస్త్రవేత్త, చీడపీడల విభాగం మాట్లాడుతూ మంకీ గన్స్ ను ఎలా ఉపయోగించుకోవాలో డెమో ద్వారా రైతులకు సూచించారు. అదేవిధంగా ఈ గ్రామాల్లోని ఇద్దరు చొప్పున రైతులకు అడవి పందులు బెడద నుంచి పంటలను రక్షించుకోవడా నికి వలను కూడా అందివ్వడం జరిగింది దానిని కూడా ఎలా ఉపయోగించుకోవాలి సూచించారు. ఉద్యాన శాస్త్రవేత్త బి శివ మాట్లాడుతూ మంకీ గన్స్ ముఖ్యంగా కూరగాయ పంటలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలియపరచి రానున్న రోజుల్లో వీటి యొక్క ఉపయోగాన్ని మరింతగా విస్తృత పరుస్తామని రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో అన్నపూర్ణ మాట్లాడుతూ రైతులు కెవికె భద్రాద్రి కొత్తగూడెం వారు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకొని పంటలు నష్టాల బారిన పడకుండా రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 60 మంది అభ్యుదయ, మహిళ రైతులు పాల్గొన్నారు.



సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ లో సోమవారం జక్కి సాయి వంశీకృష్ణకు నడిగూడెం గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ గా కారుణ్య నియామక పత్రాన్ని అందజేస్తున్న కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, డీపీఓ యాదగిరి

## వడదెబ్బతో ఉపాధి హామీ కూలి మృతి



**పెన్ పహాడ్ మే 18 (జనంసాక్షి) :**
వడదెబ్బకు గురై ఉపాధి హామీ కూలి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మాచారం ఎస్సీ కాలనీలో సోమవారం చోటు చేసుకుంది స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిత్రం ఎల్లమ్మ (67) వివిజి రాంజీ ఉపాధి పథకంలో ఉపాధిలో హామీ పనులకు వెళ్లి పనిచేసి భోజన విరామ సమయంలో చెట్టు క్రిందకి వచ్చి సేద తీరుతూ అకస్మాత్తుగా కుప్పకూలి కింద పడిపోయింది దీంతో పనిచేస్తున్న కూలీలు, భర్త నరసయ్య వెళ్లి చూసేసరికి అప్పటికే మృతి చెందిందనీ తెలిపారు మృతురాలికి భర్త,ఇరువురు కుమారులు ఉన్నారు ఉపాధి కూలికి వెళ్లి మృతి చెందడంతో గ్రామం లో కుటుంబంలో విషాదఛాయాలు అలుకున్నాయి..

**మృతురాలు కుటుంబానికి ఐదు లక్షలు చెల్లించాలి**

**సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు**

మాచారం గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి ఎల్లమ్మ కూలికి వెళ్లి వడదెబ్బకు గురై మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆమె కుటుంబానికి ప్రభుత్వం ఐదు లక్షలు రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...పని ప్రదేశాల్లో ఎటువంటి కనీస సౌకర్యాలు కల్పించకపోవడం వల్లే ఉపాధి కూలీలు వడదెబ్బకు గురవుతున్నారని ఆరోపించారు వెంటనే ఎక్స్గ్రేషియా చెల్లించకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు... ఎల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు.

## అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యంకావాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ప్రగతి పనులు

**హుజుర్ నగర్, (జనంసాక్షి) :**
అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగల వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం పట్టణంలో పెరిక కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన దొంగరి వెంకటేశ్వర్లుని మున్సిపల్ కౌన్సిలర్ కోలా ఉదయభానుఉపేందర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ప్రగతి పనులు పూర్తి చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు ఎక్కడ ఎన్నడూ లేనివిధంగా పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నా ఘనత మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కి దక్కిందన్నారు. సన్న బియ్యంతో పేదల కుటుంబాల్లో వెలుగులు నిండినాయన్నారు. ప్రతి పేద కుటుంబం సన్న బియ్యం తింటూ సంతోషంగా గడుపుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె. నాగేశ్వర్రావు, ధనుంజయ్, పోతుల జ్ఞానయ్య, పోటు ఉపేందర్, పాలడుగు రాజు, గొట్టముకుల రాములు, బండి భాస్కర్, గొర్రె వీరబాబు, తుమ్మ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



### ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా స్పోర్ట్స్ వీక్ ప్రారంభం

### టోల్‌గేట్ నుండి మండల కార్యాలయం వరకు పరుగు తీసిన ప్రజాప్రతినిధులు, అధికారులు





**మాడుగులపల్లి, మే 18 (జనంసాక్షి):**
నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రజా పాలన 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మాడుగులపల్లి మండల కేంద్రంలో సోమవారం ఉదయం స్పోర్ట్స్ వీక్ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఇందులో భాగంగా ఉదయం 6:30 గంటలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో ఫిట్ యాక్టివ్ తెలంగాణ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు మండలంలోని టోల్‌గేట్ నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు కలిసి ప్రత్యేక రన్ (పరుగు) నిర్వహించారు అనంతరం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రతి ఒక్కరికీ శారీరక, మానసిక ఉల్లాసం, ఒత్తిడి ఉపశమనం కోసం యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ వ్యాయామం, యోగాను భాగం చేసుకోవాలని, శారీరక దృఢత్వంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ హెల్త్ రన్ యోగా కార్యక్రమాల్లో మాడుగులపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ (రాఎ) కృష్ణయ్య, మండల పంచాయతీ అధికారి (ఓఖా) సంగీత, మాడుగులపల్లి గ్రామ సర్పంచ్ ఆరూరి నరేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ (ఖీఎ) సత్యనారాయణ,ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మి, జిపిఓ పెద్దమాం శ్రీనివాస్, వెంకన్న, రవి, జానయ్య, పంచాయతీ కార్యదర్శులు కాసిం, సతీష్, నాగేందర్, షాకిర బేగం, బషీర్, ఎంపీఓ ఆపరేటర్ సైదులు, పాటు రెవెన్యూ, ఐసీడీఎస్, మండల కార్యాలయ సిబ్బంది వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నల్లగొండలో ఉల్లాస్ కార్యక్రమంపై అవగాహన శిక్షణ



**నల్లగొండ ప్రతినిధి, మే 18, (జనం సాక్షి):**
నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉల్లాస్ కార్యక్రమంపై ఒకరోజు ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ విద్యా విధానం లో భాగంగా అమలు చేస్తున్న ఉల్లాస్ కార్యక్రమం ద్వారా పట్టణ ప్రాంతాల్లో సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మేయర్ తెలిపారు. మహిళలు, నిరక్షరాస్యులకు చదవడం, రాయడం మాత్రమే కాకుండా డిజిటల్ అక్షరాస్యతపై కూడా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. స్మార్ట్‌ఫోన్ వినియోగం, ఆన్‌లైన్ బిల్లుల చెల్లింపు, బ్యాంక్ ఖాతాల నిర్వహణ, పొదుపు అలవాట్లు, ఏటీఎం వినియోగం వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలపడతారని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ప్రజలకు చట్టపరమైన అవగాహన, పౌర హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమాచారం అందిస్తున్నామని తెలిపారు. అలాగే ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, పట్టణ ఆరోగ్య కేంద్రాల సేవల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. డి.డి. అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆర్థిక క్రమశిక్షణ అవసరమని తెలిపారు. బ్యాంక్ ఖాతాలు తెరవడం, పొదుపు అలవాట్లు పెంపొందించడం, ఏటీఎం వినియోగం, ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తత వంటి అంశాలపై సమగ్ర శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. డి.ఎం.సి శివాజీ మాట్లాడుతూ ప్రతి మహిళ అక్షరాస్యురాలిగా మారితేనే సమాజంలో సంపూర్ణ అక్షరాస్యత సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర, డి.డి. అనిల్ కుమార్, డి.ఎం.సి శివాజీ, టి.ఎం.సి శ్రీనివాస్, సి.ఓలు, సి.ఎల్.ఆర్.పిలు, ఆర్.పిలు, ఎస్.ఎల్.ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు. ఉల్లాస్ కార్యక్రమ లక్ష్యాలు, అమలు విధానం, ప్రజల్లో అవగాహన కల్పించే అంశాలపై వారికి విస్తృతంగా శిక్షణ ఇచ్చారు.



# ఉపాధి హామీని నిర్వీర్యం చేసే మోడీ కుట్రను తిప్పి కొట్టాలి

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నాది ఐలయ్య



**చండూరు, మే 18 (జనంసాక్షి)**
పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను రద్దు చేయాలని గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు.సోమవారం చండూరు మండలంలోని శీర్దపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, పెట్రోల్ డీజిల్ గ్యాస్ పెంచడం మూలంగా నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని ఫలితంగా వ్యవసాయ కార్మికుల పైన ఆర్థిక భారం మోపబడడం మూలంగా తీవ్రమైన ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.బిజెపి కూటమి ప్రభుత్వం పేదల కష్టజీవుల వ్యతిరేక విధానాలు అవలంబిస్తుంది 2005లో వ్యవసాయ కూలీలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టం రద్దుచేసి నేడు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం వి బి జి రామ్ జి అనే కొత్తబిల్లు తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టంలేకుండ నిర్వీర్యం చేస్తున్నది మహాత్మా గాంధీ పేరు తొలగించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా 40% నిధులు ఇవ్వాలని డిమాండ్ పెట్టడం వల్ల భవిష్యత్తులో ఈ ఉపాధి పని కనుమరుగయ్యే విధానం కనబడుతుంది ఇది పెద్ద కుట్ర దీనికి వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు అన్ని వర్గాల ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని నిరసిస్తూ పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలు మొత్తం పట్టణాలలో కలిపి పట్టణాల అనే పేరుతో ఉపాధి హామీ పని రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యని వెంటనే ఈ విధానం రద్దుచేసి మున్సిపాలిటీ పట్టణాలలో ఉపాధి హామీ పనులు కొనసాగించాలని కేంద్రంలో పరిపాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న తప్పుడు విధానాల ఫలితంగా దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళుతున్నదని ఆదాయం వచ్చే ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కారు చౌకగా కార్పోరేట్ శక్తులకు ఆదాని అంబానీలకు అమ్మే వేస్తున్నాడని దీని ఫలితంగా మరింత నిరుద్యోగం పెరిగిపోతుందని పారిశ్రామిక రంగం కుంటుపడుతుందని అన్నారు.మరోవైపు గ్రామీణ ప్రాంతంలో కీలకంగా ఉన్న వ్యవసాయ రంగం బిజెపి ప్రభుత్వం కారణంగా దెబ్బతింటుందని కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే విధంగా చట్టాలను చేస్తున్నారని వ్యవసాయ రంగానికి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ వస్తున్నారనీ విమర్శించారు దేశంలో 35కోట్ల మంది ఉన్న వ్యవసాయ కూలీలకు జీవనాధారమైన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టమును నిర్వీర్యం చేస్తూ సంవత్సరం సంవత్సరం నిధులు తగ్గించుకుంటూ కేంద్ర ప్రభుత్వం వస్తున్నది దీని ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో కూలి పనులు దొరకగా తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వ్యవసాయ కూలీలు రైతులు నెట్టబడుతున్నారనీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండా శ్రీశైలం సిఐటియు నాయకులు ధనుంజయ గౌడ్ ఉపాధి కూలీల సంఘం గ్రామ అధ్యక్షులు బల్లెం విమలమ్మ ఉపాధ్యక్షులు పోలు ఇందిరమ్మ ప్రధాన కార్యదర్శి గంట రాజు సహాయ కార్యదర్శి బొల్లం సుజాత, కోశాధికారి సహాయం ముత్యయ్య. గ్రామ నాయకులు కాముశెట్టి మన్నెమ్మ.పోలు ఇందిరమ్మ.. సల్ల సుగుణమ్మ. గంట సునీత.కుమ్మరి రాములమ్మ కర్నాటి నాగమణి గంట సరిత. కటిక బక్కారెడ్డి గంట సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో మహిళా మృతి

## గ్రామంలో విషాద ఛాయలు



**గుండాల మే 18 ( జనంసాక్షి)**
మండలంలోని రామారం గ్రామంలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ షాక్ గురై ఓ మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కనగంటి మంజుల (35) కరెంటు మోటార్ ఉపయోగిస్తూ ఉదయం వారి ఇంటిని కడుగుతుండగా తెగి ఉన్న వైరల్ ను గమనించకుండా చేతితో జరపడంతో కరెంటు షాక్ కు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. ఈ ఘటన గమనించిన ఆమె కుమారుడు కనగంటి మనోజ్ ఇంటి చుట్టుపక్కల వారికి సమాచారం తెలుపగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. మంజులను మోత్కూర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలి భర్త కనగంటి దేవరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శోభన్ బాబు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ఆసుపత్రికి తరలించారు.ఈ విషాద ఘటనతో గ్రామస్తులు తీవ్రగ్భ్రాంతికి గురయ్యారు.

# నూతన ఎస్ఐ సైదిరెడ్డికి బిజెపి నాయకుల సన్మానం



**నేరేడుచర్ల (జనంసాక్షి):**
మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ సైదిరెడ్డిని బీజేపీ పట్టణ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ. పట్టణంలో గంజాయి విక్రయాలు,మత్తు పదార్థాల వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ సైదిరెడ్డిని కోరారు.యువత చెడు మార్గంలో వెళ్లకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అలాగే ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఐ సైదిరెడ్డి మాట్లాడుతూ ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని,గంజాయి నిర్మూలన,ట్రాఫిక్ నియంత్రణతో పాటు చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య,రాష్ట్ర అధ్యక్షులు నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి,సీనియర్ నాయకులు ఉరిమల్ల రామ్మూర్తి,కొప్పు లక్ష్మీనారాయణ,దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 220 ఎకరాల పట్టా భూములను నిషేధిత జాబితా నుండి

# తొలగించాలని ప్రజావాణి లో రైతులు ఫిర్యాదు

### ఆర్డీవో శ్రీనివాసుల కు ఫిర్యాదు చేస్తున్న రైతులు

**హుజూర్ నగర్, (జనంసాక్షి) :**
మేళ్లచెరువు రెవెన్యూ సర్వేనంబర్ 1057లో 220 ఎకరాల రైతుల పట్టాభూములను భూభారతి నిషేధిత జాబితా(22-ఎ) నుండి తొలగించాలని, అక్రమంగా భూభారతి నిషేధిత జాబితాలో చేర్చి రైతులను వేదింపులకు గురిచేస్తున్న రెవిన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత రైతులు, న్యాయవాది కమతం నాగార్జున సోమవారం హుజూర్ నగర్ లో ప్రజావాణిలో ఆర్డీవో శ్రీనివాసులు ను కలిసి ఫిర్యాదు చేశారు. మేళ్లచెరువు సర్వేనంబర్ 1057 లో మొత్తం 631 ఎకరాల భూమి ఉండగా ఇందులో 18.15 ఎకరాలు ప్రభుత్వ భూమి, 8.06 ఎకరాల భూమి సీలింగ్ భూమి, 156 ఎకరాల భూదాన్ భూమి కలదు. మిగులు దాదాపు 463.02 ఎకరాల పట్టా భూమి కలదు. ఈ విస్తీర్ణంలో 110 ఎకరాల పట్టా భూమి మైహోం సిమెంట్స్ పరిశ్రమ వద్ద ఉన్నది. దాదాపు 333 ఎకరాల పట్టా భూమి రైతుల వద్ద ఉన్నవి. రైతుల వద్ద ఉన్న 333 ఎకరాల పట్టాభూమిలో 220 ఎకరాల భూమి ప్రభుత్వ, సీలింగ్ భూమి అంటూ ఎటువంటి సమాచారం పట్టదారులకు ఇవ్వకుండా భూభారతి నిషేదిత జాబితా(22-ఎ) లో ఇటీవల రెవిన్యూ అధికారులు అక్రమంగా చేర్చారని ఆర్డీవోకు రైతులు, న్యాయవాది కమతం నాగార్జున వివరించారు. మైహోమ్ సిమెంట్ పరిశ్రమ కబ్జాలో ఉన్న ప్రభుత్వ, సీలింగ్, భూదాన్ భూములు మొన్నటి వరకు నిషేధిత జాబితాలో ఉండగా ప్రస్తుతం ఆ భూములను నిషేధిత జాబితా నుండి తొలగించి రైతుల పట్టా భూములను నిషేధిత జాబితాలో పెట్టినట్లు నాగార్జున ఆర్డీవో శ్రీనివాసులు కు వివరించారు. రైతుల పట్టా భూములను ఏకపక్షంగా సీలింగ్ భూములనీ నిషేధిత జాబితాలో చేర్చడాన్ని తీవ్రంగా పరిగణించాలని అందుకు బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. 15రోజుల్లో 185 మంది పట్టదారుల సమస్యలను పరిష్కరిస్తామని ఆర్డీవో శ్రీనివాసులు రైతులకు హామీ ఇచ్చారు. రైల్వే లైన్ భూసేకరణ సమస్యను సైతం త్వరలో పరిష్కరించినట్లు ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ప్రజావాణిలో ఆర్డీవో శ్రీనివాసులకు ఫిర్యాదు చేసిన వారిలో బుస్సా కనకరావు, రామయ్య, తోకల వెంకటేశ్వర్లు, రెళ్ల ఉప్పారావు, పసుపులేటి రామారావు, నరాలశెట్టి నరసింహారావు, నరాలశెట్టి రామ్మూర్తి పలువురు రైతులు పాల్గొన్నారు.




# లారీల కొరతను తీర్చాలి

## జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గో లిజగాల్ రెడ్డి

**కనగల్లు, మే 18 (జనంసాక్షి)**
కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తో ఐకెపి కేంద్రాలలో లారీల కొరత కారణంగా ధాన్యం కొనుగోలు నిలిచిపోయి రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే అధికారులు స్పందించి లారీల కొరత తీర్చాలని జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ పగిడిమర్రి మాజీ సర్పంచ్ గోలి జగాల్ రెడ్డి కోరారు. సోమవారం ఏ పిఎ డి మైస శ్వరావు, తో పటు రైతులతో కలిసి ఆర్డిఓ కార్యాలయాన్ని సంప్రదించారు. ఆర్డిఓ అధికారులు స్పందించి సిబ్బందితో వెళ్లి లారీలు ఏ ప్రాంతంలో ఉన్నాయో తెలుసుకొని అక్కడికి వెళ్లి లారీల యాజమాన్యంతో మాట్లాడి ఐకెపి కేంద్రాలకు వెళ్లేలా చర్యలు తీసుకొని సమస్యకు పరిష్కార మార్గం చూపారు.



# కొండపోచమ్మ ప్రాజెక్ట్ కాలువల ద్వారా చెరువులు నింపేందుకు ప్రణాళికలు



**తుర్కపల్లి, మే 18 (జనంసాక్షి)**
తుర్కపల్లి మండలంలోని కొండాపురం గ్రామం నుండి వెళ్తున్న కొండ పోచమ్మ సాగర్ కాల్వను సోమవారం నీటిపారుదల శాఖ డీఈ నాగరాజు, ఏఈ లావణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండాపురం గ్రామం నుండి తిరుమలపురం ,వీరారెడ్డిపల్లి గ్రామాల చెరువులను కాలువల ద్వారా నీటిని నింపేందుకు శాశ్వత ప్రణాళికలను తయారు చేసి చెరువులను నీటితో నింపి ఇక్కడి ప్రాంతానికి రైతులకు సాగునీటిని అందించేందుకు శాశ్వత ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రవికాంత్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెంకటేష్ యాదవ్, పాల్గొన్నారు.



## తమిళనాడులో సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం దంపతులు

**యాదాద్రి, కరస్పాండెంట్ మే 18 (జనం సాక్షి)**
తమిళనాడులోని తూత్తుకుడి జిల్లాలోని ప్రసిద్ధ తిరుచెందూర్ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో సోమవారం మురుగన్ (కుమారస్వామి) స్వామిని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సతీమణి కిరణ్ జ్యోతితో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే కుంభం దంపతులకు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## లారీల కొరతను తీర్చాలి..

**కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి**

**కనగల్లు, మే 18 (జనం సాక్షి)**
ఐకెపి కేంద్రాలకు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా లారీల కొరత తీవ్రంగా ఉన్నందున అధికారులు స్పందించి లారీల కొరతను వెంటనే తీర్చాలని జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ పగిడిమర్రి మాజీ సర్పంచ్ గోలి జగాల్ రెడ్డి కోరారు.



## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా దొండపాటి అప్పిరెడి

**నేరేడుచర్ల( జనంసాక్షి)**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా దొండపాటి అప్పిరెడ్డి బాధ్యతల స్వీకరించారు. ఈ సందర్భంగా సంఘ డైరెక్టర్లు, రైతులు,శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,సహకార సంఘం డైరెక్టర్లు, కట్ట సత్య నారాయణ రెడ్డి,చందమల్ల వెంకన్న, శంకరచారి,వేముల ఫ్రాన్సిస్, తదితరులు పాల్గొన్నారు.

## బింగి చంద్రయ్యకు పరామర్శ



**ఆలేరు మే 18 జనంసాక్షి** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం లోని గుండ్ల గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ బింగి నరేష్ తండ్రి బింగి చంద్రయ్య ఇటీవల ప్రమాదవ శక్తి తాడిచెట్టు పై నుండి పడి తీవ్రంగా గాయపడగా హైదరాబాదు నాగోల్ లోని పవన్ సాయి హాస్పటల్లో చికిత్స పొందుతున్న సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.



## ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రారంభమైన క్రీడా, యువజన వారోత్సవాలు

**చండూరు, మే 18 (జనంసాక్షి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న క్రీడా మరియు యువజన వారోత్సవాల కార్యక్రమం సోమవారం చండూరు మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ఎంఈఓ ఉట్కూరు సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో బి. యాదగిరి, కౌన్సిలర్లు హాజరై వారు మాట్లాడుతూ.. యువత, విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి క్రీడల పట్ల అవగాహన పెంచడం మరియు యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం రోజు స్థానిక చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక ఫిజికల్ డైరెక్టర్లు, చండూరు పట్టణ యూత్ వాకర్స్, విద్యార్థులు మొదలైన వారితో ధ్యానం, యోగ , చండూరు మెయిన్ రోడ్ వెంట 2 కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కటకం రమేష్, తేలుకుంట రాజకుమారి చంద్రశేఖర్, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యులు ఖలీల్, పోలీస్ సిబ్బంది ,మున్సిపల్ సిబ్బంది , పంచాయతి కార్యదర్శులు మొదలైన వారు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## జర్నలిస్టులు సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం సూర్యాపేట టౌన్ సీఐ వెంకటయ్య



**సూర్యాపేట (జనంసాక్షి):**
నిత్యం ప్రజా సమస్యలపై వార్తల సేకరణ చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా కొనసాగుతున్న వర్కింగ్ జర్నలిస్టులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు సైతం నిర్వహించడం అభినందనీయమని సూర్యాపేట టౌన్ సీఐ వెంకటయ్య అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జర్నలిస్టులు అంటే తమ వృత్తిపరంగా కావాల్సినంత బిజీగా ఉంటారు కాగా మరో అడుగు ముందుకు వేసి తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ కమిటీ వారు ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ఎండ వేడిమి బారిన పడకుండా ప్రజలకు ఊరట కలిగించేలా ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమాన్ని తలపెట్టిన వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరిని, కమిటీ సభ్యులందరిని అభినందిస్తూ ఎవరు సేవా కార్యక్రమాలు నిర్వహించిన తమ ప్రోత్సాహం సహకారం ఉంటుందని తెలిపారు.అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ తమ అసోసియేషన్ ఏర్పడిన నాటి నుండి గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్నో ఉద్యమాలు పోరాటాలు నిర్వహించినట్లు గుర్తు చేశారు.ఈ కార్యక్రమం నిర్వహించడానికి సహకరిస్తున్న తమ అసోసియేషన్ మిత్రులు అందరికీ, పట్టణ సిఐ వెంకటయ్యకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, కోశాధికారి కొరివి సతీష్ యాదవ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు దుస్సా చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగుంటి శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం కన్వీనర్ వంశీకృష్ణ శర్మ, జిల్లా సహాయ కార్యదర్శి తిరుపతి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా నాయకులు చెరుకు శ్రీనివాస్, సూర్యాపేట నియోజకవర్గ కమిటీ సభ్యులు యాతకుల మధుసూదన్, కుంచెం రాంబాబు, కొండ రవి, అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగ శారీరక మానసిక వికాసానికి ఎంతో తోడ్పడుతుంది



**నేరేడుచర్ల (జనంసాక్షి)**
ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో జిల్లా స్పోర్ట్స్ శాఖ వారి ప్రణాళికలో భాగంగా యోగ మెడిటేషన్, వాక్ మారథాన్ పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల వేదికగా ఎంపీడీవో డి.సోమసుందర్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. యోగ టీచర్ జి.శృతి యోగా సాధన చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప వరం 'యోగ' అని యోగ ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలని యోగ శారీరక, మానసి వికాసానికి ఎంతో తోడ్పడుతుందని ముఖ్యంగా విద్యార్థులు యోగాను అభ్యసించడం ద్వారా ఏకాగ్రత, ధారణ సామర్థ్యం పెంపొందుతుందని,యువత దుష్ప్రవర్తనకు, దుర్వ్యసనాలకు లోను కాకుండా యోగా నియంత్రి స్తుందని వారు యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో , ఎంపీవో నాగరాజు,ఎంఈఓ బాలు,పీఎంశ్రీ జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, డాన్స్ మాస్టర్ రాజు,పంచాయతీ కార్యదర్శులు, యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమస్య పరిష్కారానికి 1104 యూనియన్ ముందంజ

### 1104 యూనియన్ ఆధ్వర్యంలో మేడే సంబరాలు



**చండూరు, మే 18 (జనంసాక్షి):**
తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో చండూర్ సబ్ స్టేషన్ ఆవరణలో సోమవారం మేడే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కోశాధికారి యం.డి.షరీఫ్ పాష మేడే జండా ను ఆవిష్కరించినారు. జెండా ఆవిష్కరణ అనంతరం బాణాసంచాలతో మేడే సంబురాలు జరిపారు. అనంతరం ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 1104 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శి ఎన్. వెంకటయ్య హాజరై మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీల తో సంబంధం లేకుండా నిరంతరం విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ 1104 యూనియన్ అని అలాగే సంస్థలో విద్యుత్ కార్మికులు నిరంతరం కష్టపడి 24 గంటలు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నారని, ఆర్టిజన్ కార్మికులకు గ్రేడ్ ల వారీగా ప్రమోషన్లు కల్పించాలని, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతన సవరణ చేయాలని, విద్యుత్ కనెక్షన్ల సంఖ్య పెరిగి లైన్ మెన్ లపై అధిక పని భారం పడుతుందని క్షేత్రస్థాయిలో జూనియర్ లైన్ మాన్ ల పోస్టులు భర్తీ చేసి పని భారం తగ్గించాలని, విద్యుత్ సంస్థలో పని చేస్తున్నటువంటి కార్మికులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. సమావేశానంతరం డివిజన్ కోశాధికారి షరీఫ్ పాష ఆధ్వర్యంలో జిల్లా నాయకులను, డివిజన్ నాయకులను షాలువలతో ఘనంగా సత్కరించినారు.ఇట్టి కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షులు,డివిజన్ కార్యదర్శి టి.శ్రీనివాసులు, డివిజన్ అధ్యక్షులు రాంబాబు,డివిజన్ అదనపు కార్యదర్శి ఆర్.బాలు నాయక్, డివిజన్ కోశాధికారి యం.డి. షరీఫ్ పాష,డివిజన్ జాయింట్ కార్యదర్శి లింగయ్య,డిస్కం ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.ముత్తయ్య, ,చండూర్ సెక్షన్ లీడర్ షజ్జు పాష , సబ్ డివిజన్ లీడర్ అశోక్,ఎల్లేశం,ముత్యంరెడ్డి, దోటి శ్రీను, యం.వెంకన్న,సైదులు,యాసిన్, రమేష్ , అద్దంకి వెంకన్న ,సురేష్ రెడ్డి, మీటర్ రీడర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**ఎంఏ ఇక్బాల్ సిపిఎం జిల్లా నాయకులు**

**దూపటి వెంకటేష్ సిపిఎం మండల కార్యదర్శి**



**జనం సాక్షి /ఆలేరు టౌన్ మే 18**
కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ లు మాట్లాడుతూకేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల వల్ల దేశంలో పేద మధ్యతరగతి ప్రజల జీవనం దుర్లభం అవుతుందని దాని ప్రభావం నేరుగా సామాన్య ప్రజల జీవితాలపై పడుతోంది.అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరల హెచ్చుతగ్గులు దేశీయంగా పెట్రోల్,డీజిల్ ధరలపై ప్రభావం చూపు తుండగా,ఆ ప్రభావం క్రమంగా అన్ని రంగాలకు విస్తరిస్తోంది. ధరల నియంత్రణ లేకపోతే రాబోయే రోజుల్లో జీవన వ్యయం మరింత పెరిగి సామాన్యుడి బతుకు భారంగా మారి రానున్న కాలంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సూదగాని సత్య రాజయ్య సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్ వడ్డేమాను బాలరాజు కాసుల నరేష్ సంఘీ రాజు యాసారపు ప్రసాద్ మోరిగాడి అశోక్ ఎండి మథిన్ ఎండి ఖలీల్ ఘనగాని రాజు మొరిగాడి లక్ష్మణ్ ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.